క్లుప్తంగా

గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తాడు

కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి అశ్లేషారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న అశ్లేషారెడ్డి

కొందుర్గు: మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపిస్తే నాయకుడిగా కాకుండా మీకు సేవకుడిగా పని చేస్తాడని వంశీచంద్‌రెడ్డి సతీమణి అశ్లేషారెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నాయకులు మండలంలోని రేగడిచిల్కమర్రి, ముట్పూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఇక కేంద్రంలోనూ అధికారంలోకి వస్తే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలమూరు అభివృద్ధి చెందాలంటే చేయి గుర్తుకు ఓటువేసి వంశీచంద్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూర్ మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యామ్‌సుందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, ద్విజేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మొయినాబాద్: మండల పరిధిలోని చిలుకూరుకు చెందిన బీజేపీ కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. భీంభరత్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గౌర కుమార్, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, అనీల్‌కుమార్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మాణయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ దారెడ్డి కృష్ణారెడ్డి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు జొన్నాడ రాజు, నాయకులు వెంకట్‌రెడ్డి, భిక్షపతి, కురుమ సంఘం అధ్యక్షుడు దండు సురేందర్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పాపిరెడ్డిగూడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలిజర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఆదరణ కోల్పోతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ చల్లా వంశీచంద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జాంగారి రవి, అనిమి గణేశ్, వెంకటేశ్‌గౌడ్, ముకుందగౌడ్, తిరుపతియాదవ్, కావలి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కేశంపేట మండలం సంగెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రేణుకజంగయ్య ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గోరియానాయక్, సింగపాగ లక్ష్మయ్య, చీపిరి బాల్‌రాజ్, రాఘవేందర్‌రెడ్డి, యా దయ్య, సుధాకర్, యాదయ్య, నవాబ్, బాలయ్య, ఎల్లయ్య, అంజయ్య, సత్యనారాయణ, చీపిరి వెంకటేశ్ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఎంపీగా చల్లాను గెలిపించండి

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి భార్య అశ్లేషారెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేసి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

కాసానికి బీసీ సంఘాల మద్దతు



కాసానికి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటిస్తున్న నాయకులు

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అవకాశం కల్పించిందని, ఈ సారి బీసీ సంఘాలన్నీ కాసానికి మద్దతిస్తున్నట్లు నాయకులు తెలిపారు. మండలంలోని బీఆర్ఆర్ ఫాంహౌస్‌లో గురువారం నియోజకవర్గంలోని బీసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని చెప్పారు. చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు బీసీ సంఘాల నాయకులు అంతా కలిసి కాసాని గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఎం.బాల్‌రాజ్, ప్రభాకర్, వెంకటేశ్, ప్రశాంత్‌గౌడ్, నర్సింలు, రాములు, సత్తి, కుమార్, మహేందర్, ముకుందంగౌడ్, నర్సింలు, కుమార్, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నియామకం

చేవెళ్ల: బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎస్.నరేందర్‌రెడ్డిని నియమించినట్లు మండల అధ్యక్షుడు పి.ప్రభాకర్, మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్‌లు తెలిపారు. గురువారం మండలంలోని మండల ప్రధాన కార్యదర్శిగా అల్లవాడ గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డిని నియమిస్తూ వారు నియామకపత్రం అందజేశారు. బీఆర్ఎస్ గెలుపునకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని నరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, వెంకటేశ్, నర్సింలు, రాములు, సత్తి, కృష్ణ ఉన్నారు.

చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తాం

ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

షాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తామని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం పేర్కొన్నారు. గురువారం నగరంలోని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నివాసంలో మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన రమేశ్, సురేశ్, వెంకటేశ్, కృష్ణ, మహేశ్, రవి, నర్సింలు, మహేశ్, రాజు తదితరులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పటిష్ట భద్రత బీజేపీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ వాగ్దానాలు ఇవ్వడం తప్పా వాటిని అమలు చేసింది లేదని విమర్శించారు. రామరాజ్య స్థాపన కావాలంటే మళ్లీ కేంద్రంలో మోదీ సర్కార్ రావాలన్నారు. మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా ఏట్లఎర్రవల్లి గ్రామానికి చెందిన కొంతమంది మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

యువతలో ప్రతిభను వెలికితీయాలి

చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం



బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, తదితరులు

చేవెళ్ల: యువతలో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికితీసేందుకు టోర్నమెంట్‌ల నిర్వహణ ఎంతో దోహదపడుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, ఎంపీపీ ఎం.విజయలక్ష్మిలు అన్నారు. మండల కేంద్రంలోని కేవీఆర్ గ్రౌండ్‌లో కొండా వెంకట రంగారెడ్డి, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండునెలలుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ గురువారం జరిగింది. ఈ ఫైనల్ పోటీలో వికారాబాద్, చేవెళ్ల జట్లు తలపడగా వికారాబాద్ జట్టు విజేతగా చేవెళ్ల జట్టు రన్నరప్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వారు విజేత జట్టు రూ.3లక్షల నగదు, రన్నరప్‌కు రూ.2లక్షల నగదు, షీల్డ్‌లను అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో మ్యాన్‌అఫ్‌దీ మ్యాచ్, మ్యాన్‌అఫ్‌దీ సీరిస్, ఆల్‌రౌండర్ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతలను సైతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతలోని ప్రతిభను గుర్తించి వారికి ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. దాదాపు రెండు నెలలపాటు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అనేక మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. గెలుపోటములు సమానంగా తీసుకోవాలని సూచించారు. పార్లమెంట్ స్థాయిలో పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహించిన నిర్వాహకులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జి.వెంకట్‌రెడ్డి, సామ మానిక్యరెడ్డి, ఎ.శ్రీనివాస్, ఎ.మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ వైభవ్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, నాగరాజు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజలు పార్టీని ఆదరిస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని మల్కాపూర్, కందవాడ, పలుగుగుట్ట, కేసారం, నారాయణదాస్‌గూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్కాపూర్ గ్రామంలో గురువారం రాత్రి మాజీ సర్పంచ్ శేరి శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మూడోసారి గెలిపించారు. మీకు సేవ చేస్తూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానన్నారు. కందవాడ, నారాయణదాస్‌గూడ గ్రామాల్లో ఎంపీటీసీ రవీందర్, కావలి మల్లేశ్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. చేవెళ్లలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు నన్ను బీజేపీకి అమ్ముడుపోయారని అనటం సరైందికాదన్నారు. బీంభరత్, బీజేపీ కేఎస్.రత్నంల విమర్శలు సరైనవి కాదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కాసాని గెలుపు కోసం పనిచేస్తోందని తప్పకుండా చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌లు ఉన్నారు.



మల్లాపూర్ రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

షాబాద్: రైతు వ్యతిరేక కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొమరబండ, బొబ్బిలిగామ, ఎర్రోనిగూడ గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హామీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రమేశ్‌యాదవ్, అవిలాశ్‌గౌడ్, నాయకులు చంద్రశేఖర్, భూపతిరాజ్, నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మల్‌రెడ్డి ఉన్నారు.